## ఇష్టారాజ్యంగా 'డీమ్డ్' ఇవ్వడంపై స్టే ఇవ్వండి

హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదనలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని పలు విద్యా సంస్థలకు ఇష్టారాజ్యంగా డీమ్డ్ యూనివర్సిటీ హోదా ప్రకటించడం సరికాదని, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనలపై స్టే విధించాలని హైకోర్టును రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఇలాంటి వర్సిటీలతో విద్యార్థుల భవిష్యత్ ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉందని అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే ఇరుపక్షాల వాదనలు వినకుండా స్టే ఇవ్వలేమని సీజే ధర్మాసనం తేల్చిచెప్పింది. యూజీసీ సహా రాష్ట్రంలోని పలు డీమ్డ్ యూనివర్సిటీలకు నోటీసులు జారీ చేసింది. అరోరా ఉన్నత విద్య– పరిశోధన అకాడమీ, చైతన్య, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్, కేఎల్ విశ్వవిద్యాలయం (అజీజ్‌నగర్, బోరంపేట్ క్యాంపస్‌లు), సింబయాసిస్ ఇంటర్నేషనల్, విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ 15 రోజులకు వాయిదా వేసింది. 2010, 2016, 2019లో యూజీసీ నిబంధనలను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అధికార పరిధిని ఉల్లంఘించింది, రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండా డీమ్డ్ యూనివర్సిటీగా ప్రకటించడాన్ని తప్పుబట్టింది. అలాగే, యూజీసీ నిబంధనలపై స్టే ఇవ్వాలంటూ మధ్యంతర అప్లికేషన్ (ఐఏ) దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.

## జేఎన్‌టీయూ బీటెక్ ఫస్టియర్ ఫలితాలు విడుదల

### అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు 25%లోపే

హైదరాబాద్ సిటీ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ ఫస్టియర్ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షా ఫలితాలు సోమవారం రాత్రి 9 గంటలకు విడుదలయ్యాయి. జనవరిలో నిర్వహించిన మొదటి సెమిస్టర్ (రెగ్యులర్), రెండో సెమిస్టర్ (సప్లిమెంటరీ) పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ పోర్టల్‌లో ఉంచినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు వర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ అరుణకుమారి సమాచారం అందించారు. కాగా, వర్సిటీ పరిధిలో మొత్తం 60కి పైగా అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా, వాటిలో చదువుతున్న సుమారు 40వేలమంది ఫస్టియర్ విద్యార్థులు సెమిస్టర్ పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో అన్ని సబ్జెక్టులూ పాసైన విద్యార్థులు 10వేల (25శాతం) లోపే ఉన్నట్లు తెలుస్తోంది. అత్యధికంగా మ్యాథ్స్(ఎం1)లో, ఆపై ఇంజనీరింగ్ డ్రాయింగ్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఎక్కువ మంది ఫెయిలైనట్లు విద్యార్థి సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు.

## జర్మనీకి పెరుగుతున్న భారత విద్యార్థులు

పదేళ్లలో ఆరు వేల నుంచి 50 వేలకు పెరిగారు

ఇరుదేశాల మధ్య విద్య, ఆర్థిక, రాజకీయ సత్సంబంధాలే కారణం

జర్మనీ కాన్సుల్ జనరల్ కేథరీన్ మిసెరాలాంగ్ వెల్లడి



సాక్షి, ఎడ్యుకేషన్: జర్మనీలో అడుగుపెడుతున్న భారత విద్యార్థుల సంఖ్య విస్తృత స్థాయిలో పెరుగుతోందని భారత్‌లోని జర్మనీ కాన్సుల్ జనరల్ కేథరీన్ మిసెరాలాంగ్ చెప్పారు. ఇరుదేశాల మధ్య విద్య, ఆర్థిక, రాజకీయ అంశాల్లో సుహృద్భావ వాతావరణం కొనసాగుతుండటమే దీనికి కారణమన్నారు. భారత్‌లో విశిష్టమైన ఉన్నత విద్యాసంస్థలు ఉన్నాయని, వీటి ద్వారా ఎందరో నిపుణులు తయారవుతున్నారని చెప్పారు. జర్మనీకి చెందిన దాద్ (జర్మన్ అకడమిక్ ఎక్స్ఛేంజ్ సర్వీస్) భారత్‌తో భాగస్వామి అయి 65 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'దాద్' నేతృత్వంలో జర్మనీకి చెందిన 18 వర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థల వైస్ చాన్స్‌లర్స్, ప్రతినిధులు సోమవారం హైదరాబాద్‌లోని ఐఐటీ, ట్రిపుల్ ఐటీలను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేథరీన్ మాట్లాడుతూ.. 'జర్మనీలో ప్రస్తుతం 50 వేలకు పైగా భారత విద్యార్థులు ఉన్నారు. 2015లో ఈ సంఖ్య ఆరు వేలు మాత్రమే. భారత విద్యార్థులు సైన్స్ కోర్సులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అదేవిధంగా ఇరు దేశాల మధ్య సైన్స్ అండ్ టెక్నాలజీ, అకడమిక్, రీసెర్చ్ భాగస్వామ్యం ఫలవంతంగా సాగుతోంది. జర్మనీకి చెందిన పలు కంపెనీలు భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తూ.. ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి' అని చెప్పారు.

### ఏటా వేల మందికి స్కాలర్‌షిప్

దాద్ సెక్రటరీ జనరల్ డాక్టర్ కై సిక్స్ మాట్లాడుతూ.. 'దాద్' ఫెలోషిప్ వల్ల ఏటా వేల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం కల్పిస్తున్నామని.. దీంతో జర్మనీలో అడుగుపెడుతున్న భారత విద్యార్థులు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. మరిన్ని సంస్థలతో అకడమిక్, రీసెర్చ్ ఒప్పందాలు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటికే ఐఐటీ-హెచ్, ట్రిపుల్ ఐటీ-హైదరాబాద్‌లను సందర్శించామని.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇటీవలే హెచ్-క్యూబ్ ఏసీ పేరుతో రీసెర్చ్ సెంటర్ నెలకొల్పినట్లు తెలిపారు.

## యూజీసీ నిబంధనలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యాజ్యం

- డీమ్డ్ యూనివర్సిటీల్లో మా పాత్ర లేకుండా చేశారు
- వాటిని మూసేస్తే ఎవరిది బాధ్యత?.. ప్రశ్నించిన సర్కారు

హైదరాబాద్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) జారీ చేసిన నూతన నిబంధనలను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. నూతన నిబంధనల ప్రకారం అనుమతి పొందిన డీమ్డ్ టు బీ యూనివర్సిటీలు భవిష్యత్తులో మూతపడితే ఆ బాధ్యత ఎవరు వహిస్తారని, విద్యార్థుల భవిష్యత్తుకు ఎవరు జవాబుదారీగా ఉంటారని ప్రశ్నించింది. యూజీసీ ఇన్‌స్టిట్యూషన్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీస్ రెగ్యులేషన్స్ - 2023లోని 2 (15), 6, 7, 8, 29, 30 తదితర నిబంధనలను కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. కేంద్ర ప్రభుత్వం, యూజీసీతోపాటు ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీలైన అరోరా హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అకాడమీ, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ, కేఎల్ యూనివర్సిటీ, కేఎల్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్, సింబయాసిస్ ఇంటర్నేషనల్ డీమ్డ్ యూనివర్సిటీ, విజ్ఞాన్ ఫౌండేషన్ తదితర యూనివర్సిటీలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. డీమ్డ్ యూనివర్సిటీలు, వాటి ఆఫ్ క్యాంపస్‌ల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో చిన్న చిన్న దుకాణాలు, షెడ్లలో కూడా కాలేజీలు నడిపించారని, వాటిపై నియంత్రణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్రం, యూజీసీలకు నోటీసులు జారీ చేసింది. విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది.

## మల్టీ డిసిప్లినరీ పరిశోధనలకు అంతర్జాతీయ గుర్తింపు

● గియాన్ వర్క్‌షాప్‌లో జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి17 (ఆంధ్రజ్యోతి): మల్టీ డిసిప్లినరీ పరిశోధనలకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుందని జేఎన్‌టీయూ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకడమిక్ నెట్‌వర్క్ (గియాన్) సౌజన్యంతో 'కెమికల్ అండ్ బయోసెన్సార్లలో నానో మెటీరియల్స్‌'పై ఏర్పాటు చేసిన ఐదురోజుల వర్క్‌షాపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్స్‌లోనూ థియరీతో పాటు ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను కూడా అందించి విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విభిన్న రంగాలలో పరిశోధనలు చేసేందుకు ముందుకు రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అమెరికాలోని ఎలిజబెత్ సిటీ స్టేట్ యూనివర్సిటీ నుంచి వర్క్‌షాప్‌కి హాజరైన డాక్టర్ ధీజేంద్ర కుమార్ మాట్లాడుతూ నానో టెక్నాలజీ మౌలిక సూత్రాలు, కార్బన్, గ్రాఫీన్, నానోట్యూబ్ వంటి అధునాతన పదార్థాలను కెమికల్ అండ్ బయోసెన్సింగ్ ఏ విధంగా వినియోగిస్తుందో వివరించారు. కార్యక్రమంలో వర్క్‌షాప్ సమన్వయకర్త డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి, గియాన్ కోఆర్డినేటర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## JNTUH launches 5-day course on nano materials

HANS NEWS SERVICE
HYDERABAD

JAWAHARLAL Nehru Technological University Hyderabad (JNTUH) on Monday launched a five-day special course on 'Nano Materials in Chemical and Biosensors' under the Global Initiative of Academic Networks (GIAN) – 2025.

According to JNTUH officials, key highlights of the course include Gas Sensing: Detection of gases like CO, $NO_2$, $H_2$, and LPG, Glucose Sensing: Sweet glucose and non-enzymatic sensing techniques and Advanced Materials: Utilisation of graphene, carbon nanotubes, and other nano materials. The programme has selected 50 students and researchers from across the country. Special training sessions on research paper preparation, thesis and project abstract writing are also included in the course.

# నానో మెటీరియల్స్‌పై శిక్షణ ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ టీ. కిషన్ కుమార్ రెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్, గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకడమిక్ నెట్ వర్క్స్ ఆధ్వర్యంలో 'రసాయన, బయో సెన్సార్లలో నానో మెటీరియల్స్' అనే అంశంపై ఐదు రోజుల పాటు ప్రత్యేక కోర్సును నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని సోమవారం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ టీ. కిషన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూహెచ్‌లో అత్యాధునిక పరిశోధన ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయన్నారు. 'ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో సిద్ధాంతం (థియరీ)తో పాటు ప్రయోగాత్మక శిక్షణ (ప్రాక్టికల్) కూడా అందించటం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. భిన్న రంగాల్లో పరిశోధనలు చేయడానికి వెనుకాడకూడదన్నారు. తాను మెకానికల్ ఇంజనీరింగ్ చదివి, ఆ తర్వాత అమెరికాలో ఎన్ఏఎస్ఏ ప్రాజెక్టులో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పరిశోధనలు చేసిన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. మల్టీడిసిప్లినరీ విధానం అనుసరించడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించగలరన్నారు. అనంతరం అమెరికాలోని ఎలిజబెత్ సిటీ స్టేట్ యూనివర్సిటీకి చెందిన డా. జితేంద్ర కుమార్ నానో టెక్నాలజీ మౌలిక సూత్రాలు, గ్రాఫీన్, కార్బన్ నానోట్యూబ్ వంటి అధునాతన పదార్థాలు, బయో సెన్సింగ్ రంగాలలో వాటి వినియోగాలను వివరించారు. కార్యక్రమంలో రెక్టార్ డా. విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. నరసింహారెడ్డి, జీఐఏఎన్ లోకల్ కోఆర్డినేటర్ డా. హేమలత పాల్గొన్నారు.

# రేపు జేఎన్‌టీయూహెచ్‌లో వర్క్‌షాప్

కేపీహెచ్‌బీకాలనీ: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల నిర్వాహకులకు 'అవుట్ కం బెస్ట్ ఎడ్యుకేషన్ అండ్ అక్రిడేషన్' అంశంపై బుధవారం వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు వర్క్‌షాప్ కో ఆర్డినేటర్ గిరిధర్ తెలిపారు. నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్, జేఎన్‌టియుహెచ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్‌లో వీసీ, ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్‌రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ఎన్‌బిఏ మెంబర్ సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్, తదితర ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొంటారన్నారు.

# భిన్న రంగాలలో పరిశోధనలకు వెనుకాడకూడదు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భిన్న రంగాలలో పరిశోధనలు చేయడానికి వెనుకాడకూడదని జేఎన్‌టీయూ హెచ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూ హెచ్ గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకడమిక్ నెట్‌వర్క్స్ 2025 కింద "రసాయన, బయో సెన్సార్లలో నానోమెటీరియల్స్" పై ప్రత్యేక కోర్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ డా.విజయ్ కుమార్ రెడ్డి, యూఎస్ఏ ఎలిజబెత్ యూనివర్సిటీ, అసోసియేట్ ప్రొఫెసర్ డా.జితేంద్ర కుమార్, జేఎన్‌టీయూహెచ్ ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.నరసింహ రెడ్డి, గ్లోబల్ లోకల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. హేమలతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఓ, ఎన్ఓ2, హెచ్ 2.ఎస్ వంటి వాయువుల గుర్తింపు సీరమ్ గ్లూకోస్, నాన్-ఎంజైమాటిక్ సెన్సింగ్ పద్ధతులు, గ్రాఫీన్, కార్బన్ నానోట్యూబ్ వంటి పదార్థాల వినియోగం, ప్రయోగశాలలు, శాస్త్రవేత్తలు అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ప్రయోగశాలలు రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంచి, శాస్త్రవేత్తలతో నేరుగా చర్చలు జరిపే అవకాశాన్ని కల్పిస్తున్నాయన్నారు. "తాను మెకానికల్ ఇంజినీరింగ్‌లో చదివి, ఆ తర్వాత అమెరికాలో నాసా ప్రాజెక్ట్ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ పరిశోధనలు చేసిన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. మల్టీడిసిప్లినరీ విధానం అనుసరించడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించగల రన్నారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 50 మంది విద్యార్థులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా పరిశోధన పత్రాల సిద్ధం, థీసిస్, ప్రాజెక్ట్ అబ్‌స్ట్రాక్ట్ రచన వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు.

# HC defers UGC nod for deemed varsities on TG plea

**L. RAVICHANDER**
**HYDERABAD, MARCH 17**

A two-judge panel of the Telangana High Court, comprising Acting Chief Justice Sujoy Paul and Justice Renuka Yara, has deferred its decision on a writ plea challenging the UGC Institutions Deemed to be Universities Regulations, 2023, alongside earlier regulations from 2019, 2016, and 2010.

The plea — filed by the Telangana government and the commissioner of Technical and Collegiate Education, Hyderabad — argues that the UGC regulations infringe upon the state's authority to grant university status, particularly Deemed University status, and allow off-campus centres without state consent. The petitioners contend that these measures violate the Telangana Education Act, the Telangana Universities Act, and provisions of the UGC Act. Further, the petitioners assert that these regulations are unconstitutional as they conflict with Entry 32 of the State List (List II) in the Seventh Schedule of the Indian Constitution, which grants states the power to legislate on universities not established by Parliament.

The court has issued notices to Symbiosis International (Deemed) University, Malla Reddy Vishwavidyapeeth (Deemed to be University), and other universities, directing the UGC to file its response. The matter was posted for further hearing in two weeks.

### PLEA AGAINST TG LAWCET DISMISSED

Justice K. Lakshman of the Telangana High Court has dismissed a writ petition challenging the TG LAWCET 2025 notification, which allows degree-qualified candidates to apply for the 5-year integrated LLB programme. The petition, filed by student Shaik Abdul Majeeb, claimed that the notification was unconstitutional.

According to the petitioner, the TG LAWCET 2025 notification invites applications for 3-year and 5-year LLB courses for the 2025–26 academic year, stipulating that candidates for the 5-year course must have completed a two-year Intermediate Examination (10+2 pattern) or an equivalent exam with at least 45 per cent marks in the General category. However, the notification does not impose an upper age limit for applicants in courses. After reviewing the arguments, Justice Lakshman dismissed the writ plea.




### HC TO HEAR STUDENT EXPELLED BY EFLU

The Telangana High Court is set to hear a writ plea filed by PhD student Meghdeep Saha, who is challenging the dismissal of his appeal against expulsion by the English and Foreign Languages University (Eflu). Justice B. Vijaysen Reddy is presiding over the matter. Eflu had earlier received complaints of sexual harassment against the petitioner from both male and female students. In two earlier pleas, Saha contested his suspension and the subsequent recommendation by the Internal Complaints Committee to expel him. In the first plea, the court set aside his suspension, directing Eflu to conduct a fresh inquiry in strict compliance with UGC Regulations, 2015. In the second plea, the court instructed the varsity's authority to dispose of his appeal against expulsion.

### CONTEMPT CASE: RR COLLECTOR SUMMONED

Justice C.V. Bhasker Reddy of the Telangana High Court has issued a Form-1 notice for contempt of court against Ranga Reddy district collector Dr S. Harish and Shamshabad tahsildar D. Srinivas Reddy, citing their alleged failure to comply with orders. The plea, filed by Depally Narayana, challenges the Special Tribunal, Ranga Reddy district for not adhering to a court order mandating the reconsideration of a land dispute. The dispute involves an octogenarian who sought correction of revenue records for land in Nanajipur Village, Shamshabad mandal, Ranga Reddy district. Previously, the HC quashed a decision by Special Tribunal and ordered a fresh hearing. However, it was found that the Special Tribunal had dismissed the matter without a proper hearing. Taking serious note of the non-compliance, Justice Bhasker Reddy asked the respondents to explain their failure to act.

*Full report on deccanchronicle.com*

# భిన్నరంగాల్లో పరిశోధనలు చేయాలి



కోర్సు ప్రారంభోత్సవంలో వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, యూఎస్ఏ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ బిజేంద్రకుమార్, కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, కన్వీనర్ హేమలత

కేపీహెచ్‌బీ కాలనీ : భిన్న రంగాల్లో పరిశోధనలు చేయడానికి విద్యార్థులు వెనకడుగు వేయకూడదని జేఎన్టీయూహెచ్ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం వర్సిటీలో గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకాడమిక్ నెట్వర్క్స్ (జీఐఏఎన్) 2025. రసాయన అండ్ బయో సెన్సార్లలో నానో మెటీరియల్స్‌పై ఐదు రోజుల ప్రత్యేక కోర్సును ప్రారంభించారు. సోమవారం ఈ కోర్సును వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, యూఎస్ఏ ఎలిజబెత్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ బిజేంద్రకుమార్, వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, ప్రోగ్రాం కో - ఆర్డినేటర్ ఈ.హేమలత ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. నానో టెక్నాలజీ మౌలిక సూత్రాలు, గ్రాఫీన్, కార్బన్ నానో ట్యూబ్ వంటి అధునాతన పదార్థాలు, రసాయన అండ్ బయోసెన్సింగ్ రంగాల్లో టెక్నాలజీని వినియోగించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకొని పరిశోధనలు చేయాలన్నారు. ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం లో సిద్ధాంతంతో పాటు ప్రయోగాత్మక శిక్షణ అందించడం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థులు పరిశోధకులు పాల్గొన్నారు.

# PSR Telugu University renamed after Suravaram Pratapa Reddy

**The Hindu Bureau**
HYDERABAD



An inside view of Potti Sreeramulu Telugu University. NAGARA GOPAL

The Potti Sreeramulu Telugu University has been renamed after eminent freedom fighter and littérateur Suravaram Pratapa Reddy.

The Legislative Assembly on Monday passed a legislation amending the Potti Sreeramulu Telugu University Act 1985 even as Chief Minister A. Revanth Reddy has announced that the Cherlpally railway terminal will be named after Potti Sreeramulu as mark of respect to his contributions in freedom struggle and his role in carving out of the Andhra State. In another important announcement, the Chief Minister said the nature cure hospital at Balkampet will be named after former Chief Minister of united AP K. Rosaiah and his statue will be erected on the premises.

"I want the BJP members to secure the Centre's permission for naming the Cherlapally terminal after Potti Sreeramulu," Mr. Revanth Reddy said.

The Bharatiya Janata Party however criticised the Government for changing the name of the veteran freedom fighter and demanded that the Government instead rename the Osmania University, the epicentre of Telangana agitation, as Suravaram Pratapa Reddy University. Union Minister Bandi Sanjay Kumar earlier criticised the Government for its decision to rename the Telugu University.

In an oblique reference to Mr. Sanjay's remarks, CM A. Revanth Reddy said the university had been named after Suravaram Pratapa Reddy in remembrance of his contributions to Telangana. People were however trying to create apprehensions among the people on the government's decisions for political gains.

# షార్ట్ టర్మ్ కోర్సు ప్రారంభం



ప్రారంభోత్సవంలో సుష్మా

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ యూజీసీ మాలవియా మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం షార్ట్ టర్మ్ కోర్సు ప్రారంభించారు. యూజీసీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుష్మా కోర్సును ప్రారంభించారు. ఈ తరగతులు 24వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు.

# డీమ్డ్ వర్సిటీ నిబంధనలపై స్టే విధించండి

- హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు
- యూజీసీ, ఆరు డీమ్డ్ వర్సిటీలకు నోటీసులు జారీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని విద్యా సంస్థలకు యూజీసీ ఇష్టారాజ్యంగా డీమ్డ్ హోదా ప్రకటిస్తుండటంపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. 2010, 2016, 2019లో యూజీసీ జారీ చేసిన నిబంధనలపై స్టే విధించాలని కోరింది. తమను సంప్రదించకుండా హోదా ఇస్తుండటాన్ని తప్పుపట్టింది. ఈ మేరకు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఎన్‌ఓసీ లేకుండా డీమ్డ్ వర్సిటీలకు యూజీసీ అనుమతివ్వడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వర్సిటీలో కనీస సౌకర్యాలున్నట్లు ధ్రువపత్రం పొందాలని నిబంధనలు ఉన్నప్పటికీ యూజీసీ పాటించడం లేదన్నారు. అయితే దీనిపై ఇరుపక్షాల వాదనలు వినకుండా స్టే ఇవ్వలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు యూజీసీ సహా అరోరా, చైతన్య, మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్, కేఎల్(అజీజ్‌నగర్, బొరంపేట క్యాంపస్‌లు), సింబియాసిస్, విజ్ఞాన్ వర్సిటీలకు కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ 15 రోజులకు వాయిదా పడింది.

# భిన్నరంగాల్లో పరిశోధనలతో రాణించాలి: వీసీ



శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో వీసీ టీకేకే రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: భిన్న రంగాల్లో పరిశోధనలతో విద్యార్థులు రాణించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని జేఎన్‌టీయూ హెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూ, గ్లోబల్ ఇనిషియేటివ్ ఆఫ్ అకడమిక్ నెట్‌వర్క్(జీఐఏఎన్) సంయుక్త ఆధ్వర్యంలో 'రసాయన, బయో సెన్సార్లలో నానో మెటీరియల్స్' కోర్సులో ఐదు రోజుల శిక్షణ తరగతులను ఆయన ఆడిటోరియంలో ప్రారంభించి మాట్లాడారు. తాను మెకానికల్‌లో ఇంజినీరింగ్ పూర్తిచేసినప్పటికీ అమెరికాలో నాసా ప్రాజెక్టులో ఆర్గానిక్ కెమిస్ట్రీపై పరిశోధనలు చేసిన విషయాలను గుర్తు చేశారు. రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ తరహా శిక్షణతో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి మరింతగా పెంపొందుతుందన్నారు. యూఎస్ఏ ఎలిజబెత్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజేంద్రకుమార్ మాట్లాడుతూ.. నానో సైన్స్ రంగంలో చోటుచేసుకుంటున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, జీఐఏఎన్ లోకల్ సమన్వయకర్త డాక్టర్ ఈ.హేమలత తదితరులు పాల్గొన్నారు.

# Deemed or doomed? HC pulls up Centre & UGC over T univs

## Explain Stand In Two Weeks, Says Court

SagarKumar.Mutha
@timesofindia.com

**'WHAT IF INSTITUTES CLOSE OVERNIGHT?'**

- Colleges that look like 'mulgis' emerging as deemed varsities: AG
- Off-campus centres being set up indiscriminately, court told
- It is the state's duty to protect students' interests, says AG
- Cites case of KL University, which was embroiled in a fraud case
- Notices issued to KLU, Aurora, Malla Reddy deemed varsity, Symbiosis, Chaitanya and Vignan



**Hyderabad:** The Telangana high court on Monday issued notices to the central government's higher education department and the University Grants Commission (UGC) asking them to explain their stand within two weeks on the contentions raised by Telangana over the alleged usurping of the state's powers in matters of higher education and in allowing deemed universities to come up in Telangana without the state's approval.

A bench of Acting Chief Justice Sujoy Paul and Justice Renuka Yara was hearing a writ petition filed by the education secretary and also the commissioner of technical education and collegiate education who challenged the 2023 regulations of the UGC that eliminated the role of the state in matters of issuing essentiality certificates for such deemed universities.

Advocate General A Sudarshan Reddy said that some of these colleges "which look like mulgis (small shops)" were emerging as deemed universities on one hand and, as if this were not enough, these deemed varsities were setting up off-campus centres in an indiscriminate manner.

"Latest regulations allow nondescript colleges to apply for deemed status, and if essentiality certificate does not arrive within 60 days, these colleges will automatically get deemed university status," he said. What happens to students if these deemed universities shut shop overnight? It becomes the state's duty to protect the students' interests. But the state was not allowed to say whether such a varsity is essential to come up in a particular area, Sudarshan said.

The bench wondered whether the state counsel was describing these deemed universities as doomed universities and sought to know from authorities what happens if the state rejects the application within 60 days. Though Section 20 of the Education Act thrusts responsibility on the state to scan before allowing establishment of such colleges, let alone universities, the UGC says there is no need for an NOC from the state, the AG said.

Citing the case of KL University, which was recently embroiled in allegations of fraud, the AG said the UGC does not take action against such institutions, and that the state was rendered helpless. "Who will monitor the situation in a global city like Hyderabad where the standards of higher education are required to be on a higher pedestal?" the AG asked.

# పెద్ద చదువులకు పుట్టెడు సమస్యలు!



